# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 342 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.12.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## ఢిల్లీకి చేరుకున్న కిరాతకుడు రాణా!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11

ముంబాయి ఉగ్రవాద దాడుల నిందితుడు తహవూరు రాణా,ఢిల్లీ చేరుకున్నారు. అమెరికా నుంచి ప్రత్యేక విమానంలో రాణాలను ఢిల్లీకి తీసు కొచ్చారు.. నిఘా అధికారులు, దర్యాప్తు అధికారులతో కూడిన ప్రత్యేక బృందం తహవూర్ రాణాను ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం తర్వాత విమానం ఢిల్లీలోని పాలెం ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు తహవూర్ రాణా రాక నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ సహా పలు ప్రాంతాల్లో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, సాయుధ కమాండోలు మోహరించా రు. తహవూర్ రాణాను ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి బుల్లెట్ ప్రూఫ్ కాన్వాయ్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఏ ) ప్రధాన కార్యాల యానికి తీసుకెళ్లనున్నట్లు తెలిసింది. అక్కడ అధిక భద్రత మధ్య ఆయన్ని విచారించను న్నట్లు తెలుస్తోంది. అనంతరం రాణాను తీహార్ జైలుకు తరలించే అవకాశం ఉ న్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు ఈ కేసును వాదించేందుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నరేందర్ మాన్‌ను నియమిస్తూ కేంద్ర హోం శాఖ (ఎంహెచ్ఏ) గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

## రాజీవ్ యువ వికాస పథకంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల యువత సొంతంగా ఉపాధి పొందేందుకు ఆర్థిక సహాయం చేసే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఈ పథకం ద్వారా యువత కు వారు కోరుకున్న రంగా ల్లో ఉపాధి పొందేందుకు రాయితీతో కూడిన రుణా లను గరిష్టంగా రూ.4లక్షల వరకు అందించనుంది. దీంతో భారీ సంఖ్యలో నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకుంటు న్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద రాష్ట్ర వ్యాప్తం గా సుమారు రూ.6వేల కోట్లతో దాదాపు 5లక్షల మంది నిరుద్యోగ యువత కు రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ఇటీవల బడ్జెట్ లో నిధులనుసైతం కేటాయించింది. ల 21 నుంచి 60ఏళ్లలోపు వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతంలో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలలోపు ఉండాలి. అదే పట్టణ ప్రాంతంలో వార్షిక ఆదాయం రూ.2లక్షల లోపు ఉండాలి. రాజీవ్ యువ వికాసం పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లోని లబ్ధిదారులకు మరింత మేలుచేకూర్చేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం లబ్ధిదారులు వ్యవసాయ యంత్ర పరికరాలు పొందేందుకు రుణసాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత రుణసాయానికి అనువైన యంత్ర పరిక రాలపై ప్రతిపాదనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖను ఆదేశించింది. దీనికి అనుగుణంగా అధికారులు ప్రభుత్వానికి జాబితా పంపించారు. డ్రోన్లు, చిన్న ట్రాక్టర్లు, రొటోవేటర్లు, ప్యాడిబేలర్లు, కాటన్ ష్రెడ్డర్లు, బూమ్ స్ప్రేయర్, సీడ్–ఫెర్టిలైజర్ డ్రిల్, బండ్ ఫోర్మర్, డిస్క్ హారో, పవర్ వీడర్, బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రేయర్, ఆటో ఆపరేటెడ్ నాగళ్లు, మల్చింగ్ మెషిన్లు తదితరాలు పంపిణీకి అనువుగా ఉంటాయని వ్యవసాయశాఖ నివేదిక అందించింది. వ్యవసాయ రంగానికి యంత్ర పరికరాల అవసరం, డిమాండ్ దృష్ట్యా వాటిని రాజీవ్ యువవికా సంలో చేర్చడం జరిగిందని బీసీ కార్పొరేన్ ఎండీ మల్లయ్య బట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉండే యువత ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. ఈ క్రమంలో ఎక్కువ మంది సాగు సమయంలో ఉ పయోగించే యంత్ర పరిక రాలకోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వారికి లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## అధికారులు సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు మంత్రి సీతక్క

### తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11

ఉత్తరాఖండ్ మరియు అహ్మదాబాద్ పర్యటనల అనంతరం మంత్రి సీతక్క ఈరోజు ప్రజాభవన్లో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ... పోషకాహార తెలంగాణే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. 313 సెంటర్లు ఇంకా తెరుచుకోలేదు, చిన్నారులు లేరనే సాకు చెప్పడం సరికాదు, చిన్నారులు లేని అంగన్వాడీ కేంద్రాలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి, వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని కేంద్రాలు చిన్నారులతో కల కల లాడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు గ్రేడింగులు ఇస్తాము, మంచి గ్రేడింగ్లు వచ్చే కేంద్రాల సిబ్బందికి, జిల్లా అధికారులకు అవార్డ్స్ ఇస్తారని అన్నారు. అంగన్వాడి కి అందే సరుకుల్లో నాణ్యత లోపిస్తే కటిన చర్యలు తీసుకుంటాం, ప్రతి సెంటర్ లో కనీసం 20 మంది చిన్నారులు ఉండేలా చర్యలు చేపట్టాలి, బడి బాట తరహాలోనే మీరు గ్రామాల్లో చిన్నారులను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. 30 అంగన్వాడీ కేంద్రాల్లో అసలు పిల్లలు లేరు. 198 కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య 5 లోపే ఉ ంది. 586 కేంద్రాల్లో పదిలోపే ఉన్నారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం పై వందల కోట్లు ఖర్చు చేస్తుంది. మీరు సీరియస్ గా ఉంటేనే లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. అంగన్వాడి సెంటర్లలో చిన్నారుల సంఖ్య పెంచే బాధ్యత మీదేనన్నారు. కంది పప్పు కోనుగోలు విషయంలో సొంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నారనీ ప్రశ్నించారు. ఈ–టెండర్ విధానాన్ని పాటించాలన్న ఆదేశాలను ఎందుకు పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పిదాల వల్ల మేము విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది, కొన్ని జిల్లాల అధికారులు పాత కాంట్రాక్టర్లకి కందిపప్పు సరఫరా ను నామినేషన్ పద్ధతిలో ఎందుకు కట్టబెట్టాల్సి వచ్చింది..సంజాయిషీ ఇవ్వాల్సిందేనాని అన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిని నిలిపి వేసి ఈ– టెండర్ విధానాన్నీ అవలంబించండనీ ఆదేశించారు. కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యూర్ మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలన్నారు. మీకు చెడ్డ పేరు వస్తుందని పిల్లల పోషకాహర లోపాన్ని దాచి పెడితే సమాజానికి నష్టం. 50 శాతం మంది అసలు రిపోర్ట్ చేయడం లేదు. అందుకే చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా. బలహీనమైన పిల్లలను గుర్తించి మాకు నివేదించండి. ఏం చేయాలో మేము చెబుతామని అన్నారు పిల్లల అమ్మకాలు, బాల్య వివాహాలు, నిభందనలకు విరుద్దంగా దత్తత లపై దృష్టి పెట్టండి. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తెచ్చే ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పరిశుభ్రత, పౌష్టికాహారంలో అంగన్వాడి కేంద్రాలు నెంబర్ వన్ గా నిలవాలి, డి డబ్ల్యు ఓ లతో మే. మొదటి వారంలో చింతన్ శివిర్ నిర్వహించి, అంగన్వాడి లో అందుతున్న సేవల మెరుగుదల కోసం మేధో మదనం నిర్వహిస్తామణి అన్నారు. అన్ని విభాగాల్లో తెలంగాణ అంగన్వాడి కేంద్రాలు నెంబర్ వన్ గా నిలవాలి, కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాలకు గ్రేడింగ్ ఇచ్చిన విధంగానే.. మేము జిల్లాలకు గ్రేడింగ్ ఇస్తాము. ఎక్కువ గ్రేడింగ్ ఉన్న జిల్లాల్లో అనుసరిస్తున్న విధానాలను ఇతర జిల్లాల్లో అమలు చేస్తామన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల పాత్ర చాలా గొప్పది, అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అయ్యే సరుకుల్లో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టులను బ్లాక్ లిస్టు లో పెడతామన్నారు. హైదరాబాద్ జిల్లాలో కోడిగుడ్ల సరఫరా సరిగా చేయని ఓ కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ చేసాము, తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు. సామాజిక దురాచారాలను రుగ్మతలను పారదోలే విధంగా అంగన్వాడి కేంద్రాలు పని చేయాలి, బాల్య వివాహాలు ఒకటి కూడా లేకుండా చూడాలి, మహిళలపై దాడులు వెలుగు చూసిన వెంటనే జిల్లా సంక్షేమ అధికారులు కేసులు బుక్ చేయించి బాధితులకు భరోసా కల్పించే విధంగా అధికారులు వ్యవహరించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవనీ వార్నిగిచ్చారు

## సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11

మహాత్మా జ్యోతిరావు పూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచర ణీయమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. పూలే 198వ జయంతి (ఏప్రిల్11) సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకు న్నారు. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని రేవంత్ రెడ్డి, ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉ ండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియడారు.వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధర ణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సు ను కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంద న్నారు. మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభు త్వం అనేక వినూత్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చడం జరిగిందని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితోనే విద్య, ఉపాధి అవకాశాలు అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే తొలి సారిగా బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ను అసెంబ్లీలో ఆమోదిం చడం జరిగిందన్నారు. అంతేగాకుండా మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభు త్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళా శక్తి పాలసీ ద్వారా డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, వారి పేరిట పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపు, ఆర్టీసీకి అద్దె బస్సులు ఇలా ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అయి దు వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు కూడా మహిళల పేరు మీద ఇవ్వడం జరుగుతుంద న్నారు

## జిఎస్‌టితో పన్ను ఎగవేతదారులకు చెక్




గ్రేటర్ విశాఖ:నివాస్ న్యూస్ ప్రతినిధి జిఎస్‌టి అమలుతో పన్ను ఎగవేతదారులు తప్పించుకోలేని పరిస్థితులు దేశంలో నెలకొన్నాయని సిజిఎస్‌టి కమిషనర్ (ఆడిట్) పి.ఆనంద్ కుమార్ అన్నారు. విశాఖలోని పోర్టు ట్రస్ట్ సీ హార్స్ జంక్షన్ వద్దగల జిఎస్‌టి భవన్‌లో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు జిఎస్‌టి పక్కా అమలుతో సమకూరుతాయని తెలిపారు. జిఎస్‌టి వసూలు చేస్తున్న సందర్భంలో కొన్ని నకిలీ ఇన్వాయిస్‌లనూ పట్టుకుంటున్నామన్నారు. ఈ ఏడాది రూ.1500 కోట్లు నకిలీ ఇన్వాయిస్‌లను గుర్తించగా రూ.250 కోట్లను ఇప్పటి వరకూ వసూలు చేశామని తెలిపారు. జిఎస్‌టి కౌన్సిల్‌లో ధరల రేషనలైజేషన్‌పై చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే జిఎస్‌టి రేట్లు, పన్నుల స్లాబుల రేట్లు తగ్గే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్రంలో సిజిఎస్‌టిలో ఐదు సర్కిళ్లు ఉ న్నాయని, వాటిలో 28 గ్రూపుల ద్వారా 2024–25లో ఆడిట్ ద్వారా రూ.150 కోట్లు ఆదాయం తెచ్చామని తెలిపారు.










## రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ కు ఘన స్వాగతం.

కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ యుసిసి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి





కొత్తగూడెం నివాస్ న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ కు కొత్తగూడెం పోస్ట్ఆఫీస్ సెంటర్ నందు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు మరియు కొత్తగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ యుసిసి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పథకాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వారికి అందేటట్లు కృషి చేస్తున్నమని ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు వైన్ షాపులు బంద్!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11

హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం మద్యం దుకాణాలు మూసివేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ లోని ట్రై కమిషనరేట్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ చిన్న హనుమాన్, జయంతి శోభాయాత్రలు జరగనున్నాయి. ముందు జాగ్రత్తగా శనివారం 12వతేదీ ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకి ఇవే మా ఘన నివాళులు



గాజువాక, నివాస్ న్యూస్, ఏప్రిల్ 11

జీవీఎంసీ 87 వాడ పరిధిలో గల ఆప్పికొండ కాలనీ లో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి రమణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 198 జయంతి నీ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు వారి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా ఆయన భార్యకి మొట్టమొదటి మహిళా కి చదువు నేర్పే వ్యక్తిగా అలాగే ఆడబిడ్డలకు అక్షరలు పండించేవాడుగా మతం మత్తు కత్తుల మీద కులాల కాళ్ళను నరికేవాడుగా వితంతువుల నోసుటమీద కుంకం మెరిపించేవాడిగా ఆ మహానుభావుడు జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 87 వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్, దుర్గపు దానపులు, వైసీపీ వార్డు ప్రధాన కార్యదర్శి బోండా గోవిందరాజులు, ప్రగడ శంకర్రావు, ఎన్నేటి కుమారి ,సారి పిల్లి గణపతి, పోలవరపు గోవిందా, సార్పిల్లి సత్యవతి,సారి పిల్లి పార్వతి, ఎన్నేటి వెంకటి, గండేపల్లి బుజ్జమ్మ, సార్ పిల్లి చిన్న, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేమికుడు.. పర్యావరణ రక్షకుడు: కె ఎన్ రాజశేఖర్

ప్రతి మొక్క ఒక ఔషధమే

ప్రకృతి హరిత దీక్ష భావితరాలకు నినాదం

బోకెలు వద్దు.. మొక్కలే ముద్దు




నివాస్ న్యూస్ కొత్తగూడెం

తన స్వగ్రామం వైరా,తన తండ్రి కొట్టూరు.పాండు స్ఫూర్తితో 1980వ సంవత్సరంలో తన 11వ ఏటా మొక్కల ప్రకృతి ప్రేమికుడిగా మారి,తన తండ్రి స్ఫూర్తిని కొనసాగిస్తూ 2016వ సంవత్సరం కంటే ముందు సింగరేణి సంస్థలో మరియు బయట ఎక్కడా లేని కొత్త సాంప్రదాయాలు తీసుకొచ్చారు.సింగరేణి సంస్థచే 5 అవార్డులు అందుకొని,భద్రాద్రి జిల్లా కలెక్టర్ చే ప్రశంసలు మరియు ప్రశంసా పత్రాలు తీసుకొని, వరల్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు ఎన్నో స్వచ్ఛంద సంస్థల నుంచి అవార్డులు తీసుకొనీ,ప్లాస్టిక్ బొకేలు బదులు పచ్చని మొక్కలు ఇవ్వాలి అనే నినాదానికి శ్రీకారం చుట్టిన,చిన్నారులకు పెద్దవారికి ప్రకృతి హరిత దీక్ష నిచ్చి మొక్కలు నాటించే కార్యక్రమంలో భాగస్వామ్యంలో చేసిన, ప్రతిరోజు క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ ఫోటోలు వీడియోలు తీస్తూ సింగరేణి కాలరీస్ కార్పొరేట్ సెంట్రల్ వర్క్ షాప్ మరియు 132 కెవి,ఇల్లందు బంగ్లోస్,సెంట్రల్ పార్క్ లలో,5హెర్బల్ గార్డెన్ తయారు చేసిన మరియు వన్యప్రాణుల కోసం మీ గూడు తో పాటు..పిచ్చుక గూడుని నిర్మించండి అనే నినాదంతో మట్టి చిప్పలలో నీరు,ధాన్యం ఇంటి సూర్ల క్రింద మరియు రక్షణ ప్రదేశాలలో పిచ్చుకల (ఆవాసాలు) గూళ్ళు పెట్టాలని ప్రచారం చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు,గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు మరియు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రశంసలు అందుకొని,భారత ప్రభుత్వం చే ప్రత్యేక ఆహ్వానంతో 2025జనవరి 26న రిపబ్లిక్ డే వేడుకలు కుటుంబ సమేతంగా తిలకించి వచ్చిన కె ఎన్ రాజశేఖర్ తయారుచేసిన హెర్బల్ గార్డెన్ ని ఏప్రిల్ 10వ తేదీన సందర్శించి,సుమారు 25 ఔషధ మొక్కలు తీసుకొని రాజశేఖర్ చేసిన కృషికి గాను లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు, గ్రీన్ భద్రాద్రి,లయన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంత రావు,రెడ్ క్రాస్ అద్యక్షుడు, లయన్ వేగి సూర్యనారాయణ రెడ్ క్రాస్ స్టేట్ మెంబర్ అభినందించారు.

## స్కూళ్లకు వరుసగా మూడు రోజులు సెలవు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11

వేసవి కాలం వచ్చేసింది. మార్చి నెలలోనే ఎండలు దంచేశాయి. ఇప్పుడు ఏప్రిల్ నెల నడుస్తోంది. ఓ వైపు వానలు, మరోవైపు ఎండలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 24 నుంచే స్కూళ్లకు ప్రభుత్వం సమ్మర్ హాలిడేస్ ప్రకటిం చిన విషయం తెలిసిందే. అంతకుముందే తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. 12, 13, 14 తేదీల్లో సెలవులు ప్రకటించారు. ఏప్రిల్ 12వ తేదీన రెండో శనివారం. 13వ తేదీన ఆదివారం 14వ తేదీన అంటే సోమవారం అంబేద్కర్ జయంతి కావడంతో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని స్కూళ్లు, కాలేజీలకు సెలవులు రానున్నాయి. దీంతో విద్యార్థులకు వరుసగా 12, 13, 14 వ తేదీల్లో సెలవులు రానున్నాయి.

## తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతోనే రాజ్ సుఖ్ నగర్ లో రోడ్డు పనులు ప్రారంభం



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం

మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రాజ్ సుఖ్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 8 లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో ఈ రోడ్డు పనులు ప్రారంబించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి, అన్నం రాజ్ సుమిత్ర సురేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్,కాలనీ అధ్యక్షులు దాసు జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు రావు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనారు.

# సర్కారు సన్న బియ్యం ఎఫెక్ట్ దిగొస్తున్న సన్న బియ్యం రేట్లు

## క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గిన రేటు

## ఇప్పటికే జిల్లాల్లో 80 శాతం సన్నబియ్యం పంపిణీ

## సన్న బియ్యం ధరలు దిగొస్తున్నాయి.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ. 6,500 నుంచి రూ. 5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ. 5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ. 500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. సప్లై పెరగడంతో వ్యాపారులు సన్న బియ్యం ధరలు తగ్గించారు.

తగ్గుముఖం పడుతున్న ధరలు

గత బీఆర్ఎస్పాలనలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినలేక పేదలు మార్కెట్ లో అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో సన్న బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఉగాది పర్వదినం నాడు కాంగ్రెస్ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.

ఉమ్మడి జిల్లాలో 29,28,549 మంది లబ్ధిదారులు

రేషన్ కార్డు ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 29,28,549 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతినెలా 17,869 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనుంది. గతంలో దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో వాటిని లబ్ధిదారులు రేషన్ డీలర్లకే అమ్ముకోవడంతో పెద్ద ఎత్తున రీ సైకిలింగ్ జరిగేవి. ప్రస్తుతం సన్న బియ్యం లబ్ధిదారులే వినియోగిస్తుండడంతో మార్కెట్ లో కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు.

తగ్గిన సన్న రకం బియ్యం.

ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ. 5 వేల నుంచి రూ. 6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ. 5,400, ఆర్ఎన్ఆర్ రూ. 5,400, హెచ్ఎంటీ రూ. 5,600, జైశ్రీరాం రూ. 5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ. 5,800 నుంచి రూ. 6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ. 4 వేల నుంచి రూ. 5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈ నెలలో క్వింటాల్కు రూ. 400 నుంచి రూ. 600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

## జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ జాబ్ మేళాకి 23,238 మంది నిరుద్యోగులు హాజరు 5,631 మందికి వెంటనే నియామక పత్రాలు అందజేత 9046 మంది నిరుద్యోగులు ఫైనల్ రౌండ్ కి సెలెక్ట్ ఈ ప్రోగ్రామ్ సక్సెస్ కోసం ప్రయత్నం చేసిన అందరికీ థాంక్స్ చెప్పిన మంత్రి సురేఖ.

వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ గా ముగిసింది. ఈ జాబ్ మేళాకు ఊహించదానికంటే భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరైనారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేయడం జరిగింది. నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో గాను ఉపయోగపడతాయని మంత్రి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల కళ్ళల్లో ఆనంద భాష్పాలతో కనిపించాయి. ఈ యొక్క జాబ్ మేళా కార్యక్రమంలో నిరుద్యోగ యువత కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా ఈ యొక్క జాబ్ మేళా సక్సెస్ కావడం జరిగింది. కాగా, ఈ జాబ్ మేళాలో మొత్తం 23,238 మంది నిరుద్యోగ యువత హాజరు కదా... 5,631 మందికి ఉద్యోగాలు లభించాయి. 9046 మంది ఉ




ద్యోగ అభ్యర్థికి ఫైనల్ రౌండ్ కి షార్ట్ లిస్టు అయ్యారు. వీరికి మరొక పరీక్ష నిర్వహించి సెలెక్ట్ చేస్తారని ఆయా కంపెనీల నిర్వాహకులు తెలిపారు. అయితే, ఇంత సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరు అయి... సంపూర్ణంగా వినియోగించుకోవడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ0 విజయవంతం కావడంకి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు చెప్పారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవాలు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ

మేడ్చల్ జిల్లా : కుషాయిగూడ కూరగాయల మార్కెట్ పక్కన ఏర్పాటు చేసుకున్న మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావ్ పూలే విగ్రహానికి మొదటగా పూలే విగ్రహ దాత చల్లా ప్రభాకర్ పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం రాజకీయ పార్టీలకు అతీతంగా కుషాయిగూడ గ్రామ పెద్దలు,నాయకులు, యువకులు అందరూ పాల్గొని జ్యోతిరావ్ పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పండాల శివకుమార్ గౌడ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, పనగట్ల చక్రపాణి గౌడ్, కొడకండ్ల యాదయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు క్యాత దినేష్, పండాల గణేష్ గౌడ్, బ్రహ్మ చారి,ఎల్ సి టి రాజు ముదిరాజ్,సారా అనిల్ ముదిరాజ్ ,మంత్రి లక్ష్మణ్, వెంకటేష్ యాదవ్,జి కృష్ణ కుమార్,నర్సింగ్ రావు,పంజాల శ్రీనివాస్ గౌడ్, హనుమంతు,బింగి బిక్షపతి గౌడ్, సారా శ్రీధర్,గోపాల్ యాదవ్, నలచేరువుల రాకేష్ క్రాంతి,నీరుడు బాబు, సాకేత్,బుడంపల్లి రఘుపతి గౌడ్, బాలనర్సింహా,బుడంపల్లి వెంకటేష్,కృష్ణ రావు, శ్రీ రాములు,కాసుల మధు గౌడ్,బాలకృష్ణ,నాని, కృష్ణ తదితరులు పాల్గొని పూలే గారికి ఘన నివాళులు అర్పించారు.

## అక్షర ప్రదాత, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే

పి.గన్నవరం :నివాస్ న్యూస్ ప్రతినిధి సమసమాజ స్థాపన కొరకు సొంత నిధులతో పాఠశాలను స్థాపించిన అక్షర ప్రదాత, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని పి.గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం డొక్కా సీతమ్మ ఆక్విడెక్ట్, ఎంఎల్ఏ పార్టీ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి 199 వ జయంతి వేడుకలను కూటమి నాయకులు సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని అక్షరాస్యతకై నడుం బిగించిన విద్యా జ్యోతి స్త్రీ విద్యావ్యాప్తికుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. పూలే సమాజానికి చేసిన సేవా కార్యక్రమాలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండాడ నాగమణి, నియోజవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబు, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు డొక్కా నాథ్ బాబు, సంసాని పెద్దిరాజు, వాసంశెట్టి కుమార్, చొల్లంగి సత్తిబాబు శేరు శ్రీను గుత్తుల రామకృష్ణ, యండ్రా శ్రీను, అరుమిల్లి సాయిబాబు, బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు రామకష్ణ, ఈశ్వరరావు, యడ్ల ఏసుబాబు, దొమ్మేటి వెంకటేశ్వర్లు, ఆదిమూలం సూర్యకావు, గుడాల సంపత్ చీకట్ల రామకృష్ణ, మూసినా వెంకటేశ్వరావు, బొరుసు సుబ్బరాజు, శేరు త్రిమూర్తులు, తాటికాయల శ్రీను, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సెక్యూరిటీపై రాజకీయ సెగలు.



**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

రామగిరిలో జగన్ టూర్ సందర్భంగా భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. జగన్‌ను చూడడానికి జనం భారీగా తరలిరావడంతో, ఆ తాకిడికి హెలికాప్టర్ విండ్ షీల్డ్ డ్యామేజ్ అయింది. దీంతో జగన్ బెంగళూరుకు కారులో వెళ్లిపోయారు. ఈ ఘటనపై రాజకీయాలు వేడెక్కాయి. ఏపీలో వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి సెక్యూరిటీపై వివాదం ఆగట్లేదు. అధికార, విపక్షాల మధ్య నాన్‌స్టాప్‌గా డైలాగులు పేలుతున్నాయి. రామగిరిలో మొదలైన రచ్చ రోజురోజుకు రాజుకుంటోంది. రాజకీయంగా సెగలు రాజేస్తోంది. చూస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి పాకేలా ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరిలో జగన్ టూర్ సందర్భంగా భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. జగన్‌ను చూడడానికి జనం భారీగా తరలిరావడంతో, ఆ తాకిడికి హెలికాప్టర్ విండ్ షీల్డ్ డ్యామేజ్ అయింది. దీంతో జగన్ బెంగళూరుకు కారులో వెళ్లిపోయారు. అయితే.. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కు సరైన సెక్యూరిటీ కల్పించడంలో అధికార కూటమి విఫలమైందంటూ విపక్ష నేతలు విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో సీపీఐ నేత కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్ష నేతల విమర్శలను పట్టించుకోవాలని అధికార కూటమికి సీపీఐ ఏపీ కార్యదర్శి రామకృష్ణ హితవు పలికారు. జగన్ భద్రతపై తమకు ఆందోళన ఉందంటున్నారు వైసీపీ సీనియర్ నేత బొత్స. జగన్‌కి రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. 1100 మంది పోలీసులతో రక్షణ కల్పించామని చెబుతున్నారని, అయితే హెలిపాడ్ దగ్గర వంద మంది పోలీసులు కూడా లేరన్నారు. ఇక బొత్స కామెంట్లకు కౌంటర్ ఇచ్చారు మంత్రి నిమ్మల రామానాయుడు.. వైసీపీ నేతలు డబ్బులు పంచిపెట్టి హెలికాప్టర్ దగ్గరకు జనసమీకరణ చేశారని ఆయన ఆరోపించారు. హెలికాప్టర్ దగ్గర 250 మంది పోలీసులను పెడితే , భద్రత లేదు అంటూ వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారని నిమ్మల మండిపడ్డారు. ఈ వివాదం ఇంకా ఎంతవరకు వెళుతుందో చూడాలి.

# కుమార్తె వివాహ వేడుకకు ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే అమిలినేని

**ఎమ్మెల్యే దంపతులు, వారి కుమారుడు, వియ్యంకులు రాజగోపాల్ దంపతులతో కలసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కి పెళ్లిపత్రిక అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని**





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు వారి సతీమణి రమాదేవి, కుమారుడు అమిలినేని యశ్వంత్, వియ్యంకులు ముత్తినేని రాజగోపాల్ వారి సతీమణి రాధమాధవిలు విజయవాడలో ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, వారి సతీమణి నారా భువనేశ్వరి ని, విద్యా, ఐటీ శాఖ మంత్రి ,నారా లోకేష్ ని కుమార్తె పెళ్లి పత్రికను అందించి వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించాలని కోరారు

# ఏపీలో నర్సింగ్ విద్యకు కామన్ ప్రవేశ పరీక్ష మంత్రి సత్య కుమార



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

ఏపీలో నర్సింగ్కు 2025–26 విద్యాసంవత్సరం నుంచే కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. దేశంలోనే ఇది మొదటిసారని, నర్సింగ్ విద్యలో రాజీపడబోమని చెప్పారు. నర్సింగ్ కాలేజీల ప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ నుంచి కాకుండా జులై నుంచే ప్రవేశాలు ఉంటాయని పేర్కొన్నారు. విద్య నాణ్యతపై అలసత్వాన్ని సహించబోమని పేర్కొన్నారు.

# ఎన్ఐఏ కస్టడీలో ముంబై దాడుల సూత్రధారి తహవూర్ రాణా



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

ఉ.11గంటలకు ఎన్ఐఏ ఉన్నతాధికారుల కీలక సమావేశం విచారణపై ఎన్ఐఏ డీజీతో చర్చించనున్న దర్యాప్తు బృందం తహవూర్ రాణాను విచారించనున్న ఎన్ఐఏ అధికారులు ఎన్ఐఏ కార్యాలయం ప్రత్యేక సెల్‌లో విచారణ పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, ఉగ్రవాదులతో.. రాణాకు ఉన్న సంబంధాలపై ఆరా తీయనున్న ఎన్ఐఏ పాక్ సైన్యం, ఐఎస్ఐతో సంబంధాలు.. 26/11 దాడుల్లో పాకిస్తాన్ పాత్రపై ఎన్ఐఏ ఆరా తహవూర్ రాణా ఉన్న సెల్‌లో రెండు సీసీ కెమెరాలు విచారణను వీడియో రికార్డ్ చేయనున్న ఎన్ఐఏ

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి


## ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

ఏపీలో త్వరలో ఎన్నికల మోత మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని అధికారులకు సూచనలు చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని నీలం సాహ్ని ఆదేశించారు. రానున్న సంవత్సరంలో ఏపీలో జరిగే ఎన్నిలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రణాళికా బద్ధంగా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, పోలీస్ బలగాలు, ఎలక్ట్రోరల్ రోల్ అంశాలపై దృష్టి పెట్టాలన్నారు.

# వరంగల్ నిట్ విద్యార్థి ఆత్మహత్య



**వరంగల్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

వరంగల్ నిట్‌లో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న హైదరాబాద్ – కొత్తపేటకు చెందిన హృతిక్ సాయి (22) బుధవారం నుండి కనపడకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన తోటి విద్యార్థులు.. గురువారం సాయంత్రం కాలేజీ సమీపంలోని వడ్డేపల్లి చెరువులో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. ఆ మృతదేహం హృతిక్ సాయిదే అని గుర్తించిన తోటి విద్యార్థులు.మార్కులు తక్కువగా రావడంతో హృతిక్ సాయి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం..!!

# కర్కాటి మల్లికార్జున కి జన్మదిన శుభాకాంక్షలు



కొడవలూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏప్రిల్ 11 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామంలో ఉన్న కరకాటి మల్లికార్జున( జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు)కి 51 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొడవలూరు మండలం ప్రజలు మరియు రాజుపాలెం గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# పటిష్టమైన ప్రణాళికతో వచ్చే విద్యా సంవత్సరం మరింత అభివృద్ధి సాధించాలి



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని జిల్లాను విద్యాపరంగా ముందు స్థాయిలో నిలపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో జరిగిన వార్షిక సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో విద్యాపరంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టామని వాటి ఫలితంగా మంచి ఫలితాలు వస్తున్నాయని,ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరం జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూ వచ్చే విద్యా సంవత్సరానికి పటిష్టమైన ప్రణాళికలు రచించుకుని నాణ్యమైన విద్యను పిల్లలకు అందించడానికి కృషి చేయాలని సూచించారు. జిల్లాలో విత్తనాల సేకరణ పై విద్యార్థిని విద్యార్థులకు పోటీలను నిర్వహించ నున్నామని దీనిలో భాగంగా కాంప్లెక్స్ స్థాయిలో ఎక్కువ విత్తనాలు సేకరించిన పాఠశాలకు 1000,మండల స్థాయిలో ఎక్కువ విత్తనాలు సేకరించిన పాఠశాలకు 5000, జిల్లాస్థాయిలో ఎక్కువ విత్తనాలు సేకరించిన పాఠశాలకు 50000 నగదు ప్రోత్సాహకాలు అందించనున్నామని తెలిపారు.అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు వేసవికాలంలో అభ్యసనకు దూరం కాకుండా ఉండటానికి ఐటీసీ వారు ఇచ్చిన నోట్ పుస్తకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ %ఖీూచీ% లో భాగంగా మన జిల్లాలో చేపట్టిన బాలమేళా విజయవంతంగా నిర్వహించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వచ్చే విద్యా సంవత్సరం కూడా వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్లి నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని ప్రధానోపాధ్యా యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజు శేఖర్,జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్.మాధవరావు, సమగ్ర శిక్ష ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్, జిల్లాలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పవన్ చిన్న కుమారుడిపై అసభ్యకర పోస్టులు

**కేసు నమోదు చేశామన్న గుంటూరు జిల్లాఎస్పీ**

**విజయవాడలో కూడా మరో కేసు**




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

అగ్నిప్రమాదంలో పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డాడు. ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేయంతో ఇంటికి వచ్చేశాడు. చిరంజీవి మార్క్ శంకర్ ఆరోగ్యం గురించి ట్వీట్ చేశారు. ప్రమాదం నుండి కాపాడినందుకు ఆంజనేయ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే, కొందరు 'ఎక్స్'లో మార్క్ శంకర్‌పై అసభ్యకర ట్వీట్‌లు చేశారు. దీనిపై ఫిర్యాదు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. త్వరలోనే వారిని అరెస్ట్ చేస్తామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్ స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. రెండు రోజుల పాటూ ఆస్పత్రిలో వైద్యం అందించిన తర్వాత డిశ్చార్జ్ చేయడంతో ఇంటికి తీసుకొచ్చారు. అయితే పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడిపై 'ఎక్స్'లో అభ్యంతరకరంగా ట్వీట్‌లు పెట్టారు.. మాటల్లో చెప్పలేని విధంగా దారుణంగా రాశారు. అయితే దీనిపై ఫిర్యాదు రావడంతో ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఆ అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని.. ఇదే అంశంపై విజయవాడలోనూ కేసు నమోదైనట్లు చెప్పారు. మహిళలు, చిన్నారులపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన, వ్యక్తిత్వ దూషణకు సంబంధించిన వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత, డీజీపీ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తెసుకుంటామని హెచ్చరించారు గుంటూరు జిల్లా సతీష్‌కుమార్. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెండవ కుమారుడు మార్క్ శంకర్ పై, వారి కుటుంబాన్ని అత్యంత నీచమైన మాటలతో దూషిస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెడుతున్న దుర్మార్గులను, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన తరపున గుంటూరు జిల్లా ఎస్ పి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది' అని జనసేన పార్టీ నేతలు కూడా ట్వీట్‌లు చేశారు. అంతేకాదు ఒక జనసేన కార్యకర్త ఈ అసభ్యకరమైన ట్వీట్ అంశాన్ని హోంమంత్రి వంగలపూడి అనితకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గుంటూరు జిల్లాలో పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యంపై మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు. 'మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే వుంటాడు. రేపు హనుమత్ జయంతి, ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆయా ఊళ్ళల్లో, ఆయా ప్రాంతాల్లో మార్క్ శంకర్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ మా కుటుంబానికి అండగా నిలబడి ఆ బిడ్డ కోసం ప్రార్ధనలు చేస్తున్నారు, ఆశీస్సులు అందచేస్తున్నారు. నా తరపున, తమ్ముడు కళ్యాణ్ బాబు తరపున, మా కుటుంబం యావన్మంది తరపున మీ అందరికీ ధన్యవాదాలు తెలియ చేస్తున్నాం' అన్నారు. మెగాస్టార్ చిరంజీవి దంపతులు కూడా ప్రస్తుతం సింగపూర్‌లోఉన్నారు.. పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడికి ప్రమాదం జరిగిన రోజు సాయంత్రం అక్కడికి వెళ్లారు. పవన్ కళ్యాణ్ కూడా సింగపూర్‌లో ఉన్న సంగతి తెలిసిందే.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాయకుల సమావేశ లో ఏపీ సీఎం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమాల అమలులో మంచి ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు.

# రేపే ఇంటర్ పరీక్ష ఫలితాలు



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

ఏపీ ఇంటర్ పరీక్షల ఫలితాలు రేపు శనివారం విడుదల కనున్నాయి. శనివారం ఉదయం 11గంటలకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను resultsbie.ap.gov.inలో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా ఈసారి ఫలితాలు మన మిత్ర వాట్సాప్ నవంబర్ 9552300009 ద్వారా కూడా వెల్లడించడం జరుగుతుందని చెప్పారు. వాట్సాప్ నెంబర్ కు "హాయ్" సందేశాన్ని పంపడం ద్వారా ఫలితా లను తెలుసుకోవచ్చునని నారా లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రథ మ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులకు లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మీ కృషి రేపటి ఫలితాల్లో ప్రతిబింబించాలి.. ఉజ్వల భవిష్యత్తుకు తలుపులు తెరవాలని ఆకాంక్షిస్తున్న తెలిపారు.ఏపీలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుంచి 19వ తేదీ వరకు జరగ్గా.. ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు మార్చి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగాయి.

## ఐదేళ్ల బాలికపై యువకుడి అత్యాచారయత్నం



**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్ పల్లి గ్రామంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఐదేళ్ల బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన యువకుడు(23) బాలిక కేకలు వేయడంతో వదిలేసి అక్కడి నుంచి పారిపోయిన యువకుడు కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## అకాల వర్షాలు పిడుగులు తీవ్ర విషాదం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్11 అకాల వర్షాలకు చేతికొచ్చిన పంట నాశనమవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, జనగామ, సిద్ధిపేట, మహబూబ్నగర్, నిర్మల్ జిల్లాల్లో మామిడి కాయలు, వరి, మొక్కజొన్న, మిర్చి, జొన్న పంటలు నేలకూలాయి. ములుగు జిల్లా మెట్లగూడెంలో 15 ఎకరాల పంట నష్టపోవడంతో రైతు నర్సింహారావు పురుగుమందు తాగారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉంది. వేర్వేరు చోట్ల పిడుగులు పడి ముగ్గురు మృతి చెందారు.

## జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఏసీబీ అధికారుల దాడులు



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

ట్రెజరీ ఆఫీసు లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘు రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ ఆఫీసర్లు. ఓ వ్యక్తికి సాంక్షన్ చేసిన డబ్బులకు ప్రతిఫలంగా లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన సీనియర్ అసిస్టెంట్ రఘు. నిత్యం వేధింపులకు గురి చేయడంతో ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు.

## ఎస్సీ వర్గీకరణకు గవర్నర్ ఆమోదంత్వరలో గెజిట్ విడుదల

గ్రూపుల వారీగా ఎస్సీ రిజర్వేషన్లు ఇలా...

| కేటగిరీ | గ్రూపు పేరు | కులాల సంఖ్య | 2011 ఎస్సీ జనాభాలో శాతం | రిజర్వేషన్ శాతం |
|---|---|---|---|---|
| గ్రూప్-1 | సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అత్యంత వెనుకబడిన కులాలు | 15 | 3.288 | 1 |
| గ్రూప్-2 | మధ్యస్తంగా లబ్ధిపొందిన ఎస్సీ కులాలు | 18 | 62.748 | 9 |
| గ్రూప్-3 | మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలు | 26 | 33.963 | 5 |
| మొత్తం | | 59 | 100 | 15 |

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం ఎస్సీల్లోని 59 ఉపకులాల్ని మూడు గ్రూపులుగా విభజించి, 15శాతం రిజర్వేషన్లు కల్పించేలా రూపొందించిన ఈ బిల్లుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ త్వరలోనే జారీ కానున్న గెజిట్ ఇకపై విడుదలయ్యే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు, విద్యాసంస్థల ప్రవేశాల్లో అమలు కానున్న వర్గీకరణ కాగా ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు పపోరాడుతున్న విషయం తెలిసిందే

## చేబ్రోలు కిరణ్ దాడి కేసులో అరెస్ట్ కాబడిన నిందితుల వివరాలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

1) కూరవ గోరంట్ల మాధవ్, తండ్రి: మాధవ స్వామి, 52 సం. లు, మారుతి నగర్ ఎక్స్ టెన్షన్, అనంతపురం జిల్లా

2) చిగండి.రమేష్, తండ్రి మల్లయ్య, 29 సం.లు, శేషంపల్లి గ్రామం, రామగిరి మండలం, సత్య సాయి జిల్లా.

3) తాళ్ల దామోదర్, తండ్రి: శ్రీరాములు, 29 సం. లు, కృష్ణా పురం గ్రామం, గార్ల దిన్నె మండలం, అనంతపురం జిల్లా.

4) దిగివింటి శివ ప్రసాద్, తండ్రి: రామాంజనేయులు, 32 సం. లు,పి. ఆర్ కొట్టాల గ్రామం, రామగిరి మండలం, సత్య సాయి జిల్లా.

5.) చిదగొండ్ల శివయ్య, తండ్రి: శ్రీరాములు ఏ శ్రీరాం, 27 సం. లు, శేషంపల్లి గ్రామం, రామగిరి మండలం, సత్య సాయి జిల్లా

ల6) గౌళ్ళ సురేందర్, తండ్రి చంద్ర శేఖర్, 23 సం. లు, పోలేపల్లి గ్రామం, రామగిరి మండలం, సత్య సాయి జిల్లా.

## ఒంటిమిట్ట సీతారామ కళ్యాణం పట్టు వస్త్రాలు సమర్పించిన ఏపీ సీఎం దంపతులు



**కడప జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

కడప జిల్లా ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు.

## దేవాలయాలు మన వారసత్వ సంపద.

### ఏ దేశానికీ ఇంత గొప్ప వారసత్వ సంపద లేదు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

శ్రీరామచంద్రుడు నా స్ఫూర్తి రామరాజ్యం తేవాలని నా ఆకాంక్షరాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మేలు చేయడమే నా లక్ష్యం. ఈ మాటను శ్రీరాముడి సాక్షిగా చెప్తున్నా..రామ రాజ్యమంటే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనేఒంటిమిట్టను అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం ఒంటిమిట్టను టెంపుల్ టూరిజం హబ్?గా తయారు చేస్తాం సీఎం చంద్రబాబు

## అక్షర ప్రదాత, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే

పి.గన్నవరం **నివాస్ న్యూస్ ప్రతినిధి** సమసమాజ స్థాపన కొరకు సొంత నిధులతో పాఠశాలను స్థాపించిన అక్షర ప్రదాత, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని పి.గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం డొక్కా సీతమ్మ ఆక్విడెక్ట్, ఎంఎల్ఏ పార్టీ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి 199 వ జయంతి వేడుకలను కూటమి నాయకులు సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

## మొత్తం 76.4 కే ఎం మెట్రో విస్తరణకు సీఎం నిర్ణయం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

మొత్తం 76.4km మెట్రో విస్తరణకు సీఎం నిర్ణయం హైదరాబాద్‌లో మెట్రో విస్తరణపై రేవంత్ సర్కార్ దృష్టి సారించింది. మొత్తం 76.4km మెట్రో సేవల విస్తరణకు రూ.24,269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. నాగోల్–శంషాబాద్(36.8km ), రాయదుర్గం–కోకాపేట నియోపొలిస్(11.6km ), ఎం జి బి ఎస్ –చాంద్రాయణగుట్ట(7.5km ), మియాపూర్–పటాన్‌చెరు(13.4km),LB నగర్–హయత్ నగర్ (7.1km ) మేర మెట్రో సేవలను అందించనుంది.

## చావు బతుకుల మధ్య కొట్లాడుతున్న నాగేశ్వరావు అని పరామర్శించిన బడే నాగజ్యోతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 11**

అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయినటువంటి రైతు యాలం నాగేశ్వరరావు మంగపేట మండలం మోట్లగూడెంకు సంబంధించిన వ్యక్తి ప్రభుత్వం సరైనటువంటి భరోసా ఇవ్వని కారణంగా ప్రభుత్వం మీద నమ్మకం లేక పంట నష్టపోయి మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు మాక్స్ కేర్ హాస్పిటల్ లో చావు బతుకుల మధ్య కొట్లాడుతున్న యాలం నాగేశ్వరరావు ని పరామర్శించిన బడే నాగజ్యోతి వారి కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని రైతుల కోసం కొట్లాడుతామని హామీ ఇచ్చారు నిజంగా ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే యాలం నాగేశ్వరరావు ఎంత ఖర్చుయినా ప్రభుత్వమే భరించి మెరుగైన వైద్యం అందించటమే కాక వెంటనే పంట నష్టపరిహారం చెల్లించాలని బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.

## "అలంకరణ కాదు -ఆచరణ కావాలి!"

పూలేకు పూలకూర్పే కాదు...!
ప్రజల్లో సామాజ చైతన్యం రావాలి.. !"
ఆయన ఆశయం సమాజ చైతన్యమే..!"
"మాలలు కాదు... మార్పు కావాలి..!
పూలే జయంతి పాఠశాలల నుంచే ప్రారంభమవ్వాలి..!
"మహనీయుల ఆశయాలు అలంకారాల్లో కాదు..!
ఆచరణలో ప్రత్యక్షంగా కనబడాలి..!"
"పూలమాలలతో కాదు..!
పూలే ఆశయాలతో మహనీయుడి మహాత్వం సమాజంలో మార్పుతో చూపించండి..!"
వేదాంతం కాదు, ఉద్యమం కావాలి ..!
విద్యార్థుల చైతన్యమే నిజమైన నివాళి..!
– చుంచు కుమార్



నివాస్ న్యూస్, హైదరాబాద్, ఏప్రిల్ 11:

"మహనీయుల ఆశయాలను పూల మాలలతో కాదు – ప్రజల చేతలతో మహాత్వంగా మార్చాలి," అంటూ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ప్రజలకు స్ఫూర్తిదాయకమైన పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌లో జరిగిన సభలో ఆయన ఈ విధంగా మాట్లాడుతూ"పూలే ఆశయాలు పుస్తకాల పుటల్లో కాకుండా ప్రజల గుండెల్లో పదిలంగా నిలవాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

"మాలలు కాదు... మార్పు కావాలి..!
అలంకరణలు కాదు... ఆచరణ కావాలి..!"

ఈ సందేశాలు జయంతి సభను జ్ఞాపకాల పండుగ కాకుండా, జ్ఞాన పండుగగా మార్చాయి. చుంచు కుమార్ మాటల వెనుక ఉన్న ఉద్దేశ్యం ప్రజల మనసులను తాకింది. "వేదాంతాలు కాకుండా ఉద్యమాలు, వాక్యాలు కాకుండా విద్యార్థుల చేతల్లో మార్పు చాటాలి" అంటూ చురకలెల్లిన ప్రసంగం ద్వారా సభను ఉర్రూతలూగించారు.

ప్రశ్నల పిడుగులతో ప్రభుత్వానికి ప్రశ్నల వర్షం..!

"పూలే జయంతిని ఒక్క పాఠశాలలో అయినా ఉద్యమాలుగా జరిపారా?",

"ఏ ప్రభుత్వమైనా విద్యార్థులకు ఆశయాల బోధన కోసం ఒక్క పుస్తకాన్ని ఇచ్చిందా?",

"జ్ఞానాన్ని వెలిగించే సెమినార్లు ఎక్కడ జరిగాయి?" అనే విధంగా ఆయన ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేశారు.

వేమన పద్యంతో మేల్కొలిపిన సందేశం
"పండితుడైనను పలుకుబడి లేనియెడల
మండుటెరువి మరణించునది మంచిదే"
ఈ పద్యాన్ని ఉదహరిస్తూ –!

"మహనీయుల జీవితం వాగ్ధాటికి పరిమితం కాదు, ఆచరణలో అంకితమవ్వాలి" అని స్పష్టం చేశారు. పూలే చూపిన మార్గం చదువు ద్వారా సమానత్వాన్ని సాధించడమే అని గుర్తు చేశారు.

విద్యా సంస్థలే ఉద్యమ క్షేత్రాలు కావాలి

"పూలే ఆశయాలను ఒక పార్టీకి పరిమితం చేయడం దుర్మార్గం. అవి సమాజం మొత్తానికి చెందినవిగా, ప్రతి విద్యార్థికి సాధికారత కలిగించే మార్గదర్శకంగా నిలవాలి," అని చుంచు కుమార్ పేర్కొన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఈ ఆశయాల వేదికలుగా మారాలి.

లపూలే జీవితం = చదువు ం సమానత్వం ం సామాజిక స్ఫూర్తి

వారి తత్వాన్ని చుంచు కుమార్ మూడు పాయింట్లుగా సమర్పించారు:


1. చదువు అనేది మార్పుకు ఆయుధం
2. సమానత్వమే సమాజ సుస్థిరతకు మూలం
3. సామాజిక స్ఫూర్తి లేకుండా ఎదుగుదల అర్థహీనం

చివరగా – ప్రజల్లోకి ప్రవేశించాలి ఆశయాల దీపం

"మాలలు వేసి మహనీయులను గుర్తుచేసే కాలం పోయింది. ఇప్పుడు సమాజ మార్పుకు పూలే ఆశయాలను విద్యార్థుల చేతల్లోకి ఇవ్వాల్సిన అవసరం ఉంది'' అని చుంచు కుమార్ వ్యాఖ్యానించారు. "అలంకరణ ప్రయాణం కాదు %–% ఇది ఆచరణ ఉద్యమం కావాలి" అనే ఆయన మాటలు సభలో చైతన్యం నింపాయి.

"పూలమాలలకన్నా ఆశయాల పరిమళమే మిన్న..!
జ్ఞానం జ్యోతిగా వెలిగించిన పూలే చూపిన దారిలోనే సమాజానికి మార్గం!"

## సింగరాయకొండ వైసీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు విజయవంతం



సింగరాయకొండ.**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రకాశం జిల్లా సింగరాయకొండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు విజయవంతముగా పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె సుల్తాన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు సమక్షంలో ఎస్.కె సుల్తాన్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశంలో అక్షరజ్ఞానంప్రతి ఒక్కరికి విద్యావంతులై కలిగి ఉండాలని తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు అని ఆయన గుర్తు చేశారు అదేవిధంగా ఆయన సతీమణి సావిత్రిబాయి కి చదువు చెప్పి ఆమెను తొలి మహిళ ఉపాధ్యాయురాలి గా తీర్చిదిద్దిన విషయం కూడా ఎస్.కె సుల్తాన్ గుర్తు చేశారు ఈ ఘనత జ్యోతిరావు పూలేకి దక్కిందని ఆయన అన్నారు ఏది ఏమైనాపటికి సింగరాయకొండ వైసీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు 198వ జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే వేడుకలు విజయవంతముగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు

# మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు..!

## అణగారిన వర్గాలకు వెలుగు చిమ్మిన యోధుడికి ఘన నివాళి..!






**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్, ఏప్రిల్ 11:**

సామాజిక విప్లవ మార్గదర్శి మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ భవనంలో, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..! "భారతదేశానికి గర్వకారణమైన మహనీయుల్లో మహాత్మ జ్యోతిబా పూలే ఒక మహోన్నత వ్యక్తి. బానిసత్వం కంటే హీనంగా చేయబడుతున్న వర్గాలకు చైతన్యాన్ని నూరిన మహర్షి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించబడింది. కళాకారులచే పాడిన మహాత్మ పూలేపై పాటలు, సంగీత కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

సాంఘిక నాయకుల సందేశాలు:

ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ..!

"1848లోనే అంటరానితనం తప్పు అని ప్రపంచానికి గళమెత్తిన తొలి ధైర్యవంతుడు జ్యోతిబా పూలే. పూణే సమీపంలోని కావాడీ గ్రామంలో 1827 ఏప్రిల్ 11న జన్మించిన మహనీయుడు, మాలీ కులానికి చెందినవాడు కావడం గర్వకారణం" అని పేర్కొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు:

ఈ వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి తుల రవి, జంపాల రవీందర్ (బీసీ రాష్ట్ర కమిటీ), సారంగపాణి (రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు), గొల్లగట్టు సంజీవ్ (తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు), చంటి భద్రయ్య (అంబేద్కర్ జయంతి కమిటీ), ఇరుగు పైడి మాదిగ (ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి), నెమలి నరసయ్య, శ్యామ్, వావిలాల స్వామి, నక్క బిక్షపతి, మరాఠీ రవీందర్, కార్తీక్, రుంటాల బిక్షపతి, గుగ్గిళ్ళ సాగర్, సాగర్ రేలా, విజయ్, రాహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. కళాకారులు తమ పాటల ద్వారా జ్యోతిబా పూలే సేవలను, ఆధ్యాత్మిక సమానత్వాన్ని ప్రజల మనసుల్లో నింపే ప్రయత్నం చేశారు. చైతన్య పద్య పంక్తులు (శ్రీశ్రీ శైలిలో):

బానిసల బంగారమై వెలిగిన దీపమే పూలే
వర్ణాల వలయాలన్నీ చెరసాలలోనే పెట్టినవాడే
సమానత్వపు బాణి పోసిన యోధుడు
సూర్యుడి లాగా వెలిగిన మహాత్ముడే!

# ఏఐకేఎస్ 90వ వ్యవస్థాపక దినోత్సవం - జెండా ఆవిష్కరణ

చాగల్లు (తూర్పు గోదావరి) **నివాస్ న్యూస్ ప్రతినిధి** బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ జమిందారి విధానానికి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటంలో భాగంగా ఏఐకేఎస్ 1936 లో ఆవిర్భవించింది. నాడు బ్రిటిష్ వలస దోపిడీకి, ఫ్యూడల్ జమిందారి దోపిడీకి వ్యతిరేకంగా రైతాంగ ప్రయోజనాల కొరకు ఏ ఐ ఎస్ కె ఎస్ పోరాడింది అని తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు అన్నారు . మెయిన్ బజార్లో ఉన్న సిపిఎం జెండా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ .. నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్నది అన్నారు. భారత ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదానికి లొంగిపోయి భారత రైతుల ప్రయోజనాలను అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు బలి పెడుతున్నది. సి2౦50% ప్రకారం రైతులు పండించే పంటలకు మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించేందుకు నిరాకరిస్తున్నది.




వ్యవసాయ రంగానికి కేంద్రబడ్జెట్ కేటాయింపులలో కోతలు విధిస్తున్నది. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నది. రైతాంగ ప్రయోజనాలను నిరాకరిస్తున్నది. రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ అడుగు జాడలలో నడుస్తున్నది. ఏ ఐ కె ఎస్ 90 వ వార్షికోత్సవాల సందర్భంగా గ్రామ, గ్రామానా రైతుసంఘం ( ఏ ఐ కె ఎస్ ) జెండాలు ఎగురవేసి రైతాంగ పోరాటాలను ముందుకు తీసుకువెళతామని ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమం కోసం ఇప్పటికే కొనసాగుతున్న రైతుసంఘం సభ్యత్వ క్యాంపెయిన్ ను ఎక్కడా ఆపకుండా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జిల్లా కన్వీనర్ గారపాటి మండల వెంకట సుబ్బారావు మండల కార్యదర్శి కంకటాల బుద్ధుడు సిఐటి నాయకులు కేకే దుర్గారావు చెరక కార్యదర్శి కంకటాల బుద్ధుడు సిఐటి నాయకులు కేకే దుర్గారావు చెరకు రైతులు నాయకులు కొడవటి వెంకటరాయుడు కొటారు కృష్ణారావు ఆలపాటి శ్రీరామచంద్రమూర్తి కండిపోయిన దత్తుడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో చైతన్యం తీసుకొచ్చిన 'పూలే'

అమరావతి:**నివాస్ న్యూస్ ప్రతినిధి** మహిళల్లో చైతన్యం తీసుకొచ్చిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పూలే జయంతి వేడుకలు టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై మొట్టమొదటిగా గళమెత్తిన వ్యక్తి పూలే అని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో అసమానతలను తొలగించవచ్చని పూలే భావించి కొంతమందికే పరిమితమైన విద్యను అందరికీ అందించాలనే లక్ష్యంతో అనేకమందిని చైతన్యపరిచారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ వంటి అనేక మంది సంఘ సంస్కర్తలు పూలే ఆలోచన విధానాన్ని ప్రసంశించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, పి అశోక్‌బాబు మాట్లాడారు.

టిటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్రలు : బుచ్చి రాంప్రసాద్

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ప్రతిష్టను దిగజార్చేందుకు వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్



విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతి తొక్కిసలాటకు కారణమైన హరినాథ్ రెడ్డిని కాపాడాలని వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి కుట్రలకు తెరలేపారని పేర్కొన్నారు.

# 13న విజయవాడలో "సమైక్యతా శంఖారావం"

అమరావతి:**నివాస్ న్యూస్ ప్రతినిధి** సమైక్యతా శంఖారావం" పేరుతో ఈనెల 13న విజయవాడ పిబి సిద్ధార్ధ ఆడిటోరియంలో జరుగనున్న మత సామరస్యంపై జాతీయసదస్సుకు ప్రజలు, మేధావులు, ప్రజాస్వామిక వాధులు, రచయితలు, యువత,కళాకారులు, అభ్యదయవాధులు, ఉద్యోగ, కార్మిక, కర్షక వర్గాలు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని సొసైటీ ఆఫ్ కమ్యూనల్ హార్మోనీ పిలుపునిచ్చింది. విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత సమైక్యతా శంఖారావం పోస్టర్‌ను మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, సొసైటీఫర్ కమ్యూనల్ హార్మోనీ జాతీయ ఉపాధ్యక్షులు కె. విజయరావుతో పాటు పలువురు నేతలు ఆవిష్కరించారు. అనంతరం వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ శంఖారవం సదస్సుకు రాజ్యసభ సభ్యులుచ సాహితీవేత్త, ఎఐసిసి మైనారిటీ విభాగం ఛైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘడి, సీనియర్ జర్నలిస్టు ఆనంద్‌వర్ధన్, సుప్రీంకోర్టు న్యాయవాధి ప్రశాంత్ భూషణ్, యుపి మాజీ మంత్రి మోయిద్ అహమ్మద్, ఎఐసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి, సొసైటీ ఆఫ్ కమ్యూనల్ హెూర్మోనీ జాతీయ ఉపాధ్యక్షులు కె.విజయరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్ అజీజ్‌పాషా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు. పౌర హక్కుల నేత ప్రొఫెసరు హరగోపాల్ హాజరవుతారన్నారు. దేశంలో చాపకింద నీరులా మత చాందసం విస్తరిస్తోందని, దానిని నిలువరించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, ఇదే సమయంలో మత సామరస్య శంఖారావాన్ని పూరిద్దామన్నారు. మతోనాధ్మధ రెక్కలు విచిరిచి, దేశ లౌకిక వారసత్వాన్ని కొనసాగిద్దామని ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ విషయంలో విపక్షాలతో కానీ, ముస్లిం సంఘాలతో కానీ కేంద్రం చర్చించలేదన్నారు. ఈ బిల్లు చట్ట సవరణ వెనుక మైనార్టీల ఆస్తులను కాజేసే కుట్ర దాగి ఉందన్నారు.సొసైటీ ఫర్ కమ్యూనల్ హార్మనీ జాతీయ ఉపాధ్యక్షులు కె. విజయరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతినభూని అధికారాన్న చేపట్టిన అత్యున్నత స్థాయి వ్యక్తులే రాజ్యాంగంలోని ఆశయాలకు ,లక్ష్యాలకు తూట్లు పొడుస్తుండటం విచారకరమన్నారు.


# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ


సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్‌డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫోటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



నివాస్ న్యూస్ సినిమా



ఈశాన్యామహేశ్వరిహాట్ ఇన్ బ్లూ